

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 27 జనవరి 2025 5 పేజీలు




## ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, కామారెడ్డి**



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ గావించినారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో పతాకావిష్కరణ గావించినారు. అనంతరం కలెక్టరేట్ లో జరిగిన వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , ఎస్పీ సింధు శర్మలు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. తదుపరి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సందేశం. అనంతరం రాజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాన్సువాడ బి.సి.హాస్టల్ విద్యార్థినిలచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆ తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు జ్ఞాపికలను కలెక్టర్ అందజేశారు. సి.ఎం.కప్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం విరాళాలు అందించిన సఫల ఫార్మా ఇండస్ట్రీస్ ఏం.డి. పైడి ఎల్లారెడ్డి, గాయత్రి షుగర్స్ ఏం.డి. వేంకటేశ్వర రావు లను సత్కరించారు. అనంతరం సి.ఏం. కప్ క్రీడల్లో విజేతలకు బహుమతి ప్రదానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు



కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ఎస్.పి. చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, అధికారులు, పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.





## సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య మోర్తాడ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. మోర్తాడ్ మండలం ధోన్ పాల్ గ్రామంలోనీ పర్స సంఘంలో ఆయా పథకాల కింద అర్హులై మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రైతు భరోసా క్రింద 391 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, ఆత్మీయ భరోసా క్రింద 108 మంది, నూతన రేషన్ కార్డులు 54 మంది కి మంజూరు కాగా, ఇందిరమ్మ ఇల్లు 64 మంది లబ్ధిదారులకు మంజురయ్యాయి. వీరికి కలెక్టర్ మంజూరు పత్రాలను అందజేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం తో కూడిన ఒక వీడియో క్లిప్ ను స్క్రీన్ మీద ప్రదర్శించారు . అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదె ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 31 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల క్రింద మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధి(మిగతా 2లో)





## దోన్పాల్‌లో సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం దోన్పాల్ గ్రామంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన విధానం గురించి అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ అభిమతం అని, నిరంతర ప్రక్రియగా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 31 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఏ ఒక్కరూ మినహాయించబడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు (మిగతా 2లో)

# అర్హులైన ప్రతి పేదవాడికి భరోసా పథకాలు

## - అధికారులు,కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**సూర్య, లింగంపేట్**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో నాలుగు పథకాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం మండలం లోని ఎల్లారం గ్రామంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు అట్ట హసంగా ప్రారంభించారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ లబ్ధిదారు లకు రైతు భరోస, ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోస,నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి పేద వాడికి భరోసా పథకాలు అందుతాయన్నారు.ఎవరు కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు.ప్రభుత్వం



అర్హులైన ప్రతి పేదవాడికి భరోసా పథకాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.గ్రామంలో ఎవరెవరికి పథకాలు మంజూరైనయో వారి పేర్లను వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్, గ్రామ కార్యదర్శి చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో నరేష్, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,జూనియర్ అసిస్టెంట్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్,టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్,గ్రామ మాజీ సర్పంచ్ మల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు సుబ్బాల రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వంజరి ఎల్లమ య్య,యాదుల్, అట్టెం శ్రీనివాస్,సంద బాలయ్య, గోవింద్,నిజ్జన విట్టల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య-ముప్కాల్**



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహిం చారు.. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేష్ ఆనంద్, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణ, పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రజినీకాంత్, వ్యవసాయా ధికారి కార్యాలయంలో ఏవో సాయికృష్ణ లు జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. అదేవిధంగా పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో సైతం వేడు కలు ఘనంగా చేపట్టారు. ముప్కాల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థుల సాంస్కృ తిక, క్రీడా నైపుణ్యాలను చూసి మండల ప్రజలు పాఠశాల విద్యార్థులను అభినందించారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు ప్రత్యేక బహుమతులను స్థానిక గ్రామ ప్రతినిధులు అందజేశారు. వేంపల్లి, రెంజర్ల, నల్లూర్, వెంచిర్యాల, నాగంపేట్, కొత్తపల్లి గ్రామాల్లోని జీపీలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల మధ్య గణ తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించా రు. విద్యార్థుల చేత పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. వేంపల్లి, రెంజర్ల ప్రాథమిక సహకార సంఘం సొసైటీ చైర్మన్లు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల గద్దెల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో రెపరెపలాడిన జాతీయ జెండా

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటరమణ, పోలీస్ స్టేషన్ లో ఎస్సై వినయ్ కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో నాగనాథ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ఈ సందర్భంగా మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తి కి కృషి చేయాలన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగంలో పొందపరచబడిన సూత్రాలను నిలబెట్టడానికి గౌరవించడా నికి రాజ్యాంగం ప్రేరణ నిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే

**సూర్య, కామారెడ్డి**



భారతదేశ 76 వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు తన నివాసంలో జాతీయ జెండాను రాష్ట్ర వ్యవ సాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడు కలలో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య- నవీపేట్**



కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం వరించిన సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఉత్సవాలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారం రమేష్ మాట్లాడుతూ.. ప్రజా వ్యవహారాలకు సంబంధించి ఆయన చేసిన కృషికి గాను ఆయనను కేంద్రం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించడం చాలా సంతోషకరమని. 40 ఏళ్ల ప్రజాపాలనలో మందకృష్ణ మాదిగ ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందని అలాంటి నాయకున్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని అందజేయడం చాలా సంతోషకరమని ఆయన చేసిన సేవలో ముఖ్యమైనవి ఆరోగ్యశ్రీ ,చిన్న పిల్లలకు గుండె జబ్బులు, వికలాంగుల పింఛను ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సేవా కార్యక్రమాలు మందకృష్ణ మాదిగ గారు ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా ఉద్యమంతో సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షకిల్, రాయల కృష్ణ ,వీరేందర్, నరహరి, పకీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రం లోని లైన్స్ క్లబ్ కార్యాల యం వద్ద 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారా యణ అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ పతాకాన్ని క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ ఎగరవేశారు. క్లబ్ సభ్యులు స్వీట్స్ పంచుకొని గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అధ్యక్షులు సత్యనారా యణ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు, మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. ఈరోజు భారత రాజ్యాంగం అమ లులోకి వచ్చిన రోజు అని తెలిపారు. ఇది మనమందరం గర్వించాల్సిన రోజు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పబ్బ సంజీవ్, ప్రోగ్రాం చైర్మన్ మామిడాల మనోహర్, క్లబ్ సభ్యులు శివ, కడపటి రాజేశ్వర్, కొప్పుల రాజశేఖర్, ఎలాల రాజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మండలి నూతన కమిటీ ఎన్నిక

**సూర్య- ముప్కాల్**



ముప్కాల్ మహిళా మండలి నూతన కమిటీని ఆదివారం రోజు ఉదయం మహిళ మండలి భవనంలో ఎన్ను కున్నారు. అధ్యక్షురాలిగా ద్యావరాశెట్టి లలిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షురాలిగా నేర సరిత, క్యాషియర్‌గా అమీనా బేగం, సెక్రటరీగా అడ్డిచెర్ల భూలక్ష్మి, జాయింట్ సెక్రెటరీగా ఉల్లి వెంకవ్వ, సలహాదారులుగా పెండెం వనజ, నాయకుడు పద్మ, కట్ట లక్ష్మి, నిమ్మ కవిత, గట్టుపల్లి మమత, జమలగిరి లావణ్య, పెంట్ వరలక్ష్మి, జిట్ట రాజమణి, దుప్పటి అంజలి, జక్కుల వని తలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మహిళా మండలి సంఘం సభ్యురాళ్లు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాల వితరణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆరేపల్లి తండా ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరేపల్లి తాండ గ్రామానికి చెందిన సబవత్ రాజు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి ఎల్లవేళలా తన వంతుగా సహాయ సహ కారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, శ్రీకాంత్, వినోద్ రమేష్, సంతోష్, దులియా నాయక్,పిర్యా నాయక్, రాజు, గణేష్, సంతోష్, ప్రవీణ్, రామ్ సింగ్, భాస్కర్, చందర్, ప్రకాష్, అంగన్వాడి టీచర్ శోభా, లక్ష్మి, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో 76వ గణతం త్ర దినోత్సవన్ని పురస్కరించుకొని ఆదివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య స్వయంపాలనను అమల్లోకి తెచ్చి భారతదేశాన్ని సౌరభమాధికార గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి తెచ్చి 76 ఏళ్ల అయిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్ట శ్రీనివాస్ గౌడ్, మేక రామకృష్ణ, పిల్లి శ్రీకాంత్, బండారు రాజశేఖర్, మైసరాద, బాదావత్ గణేష్, కాంతంరెడ్డి, బాలగంగాధర్, గంగోలి రాము, నీరడు భూషణ్, పునాది నవీన్, వీరేందర్, గంగాధర్ యాదవ్, గుంజ సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో తల్లడిల్లుతున్న తాండ గ్రామస్తులు

**సూర్య రాజంపేట / మాచారెడ్డి**



మాచారెడ్డి మండలంలోని సర్దార్ పూర్ తాండ గ్రామంలో గత నెల రోజులుగా విషజ్వరాలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ జ్వరాలు వ్యక్తి నుండి వ్యక్తికి వ్యాపిస్తూ గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితిని తీవ్రంగా ప్రభా వితం చేస్తున్నాయి. వైద్యపరీక్షల్లో తెల్ల రక్తకణాలు, ప్లేట్లెట్స్ తగ్గడం కనిపిస్తోంది, ఇది పరిస్థితిని మరింత ప్రతికూలంగా మార్చుతోంది.ప్రస్తుతం గ్రామంలో 30 మంది పైగా జ్వరాలకు చికిత్స పొందుతున్నారు. ప్రజలు ఆందోళనకు గురవుతుండగా, తక్షణమే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఉప సర్పంచ్ గణేష్ నాయక్ సంబంధిత అధికారులను, వైద్యశాఖను కోరుతున్నారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకుని, ప్రజల జీవితాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**సూర్య రాజంపేట**



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భవానీపేట గ్రామంలో యూత్ కోకో టోర్న మెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో గెలిచిన వారికి బహుమతులను మాజీ ఉప సర్పంచ్ ఆశన్నగారి రమేష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మన శారీరక ఆరోగ్యం కోసం ఎంతో ముఖ్యమని, యువత క్రీడల ద్వారా తన ప్రతిభను నిరూ పించుకోవడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడలు వ్యక్తిలో స్ఫూర్తిని పెంచి, సమాజంలో మంచి నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ క్రీడాకారులు మరియు యువకులు నారెడ్డి రవి, ఆంజనేయులు, సాయి కుమార్, నవీన్, రాజు, దేవరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన యువతను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో యువత ఉత్సాహాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని వ్యాఖ్యానించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ సంకీర్త్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఇన్చార్జ్ వైద్యురాలు దివ్య, స్థానిక బీసీ బాలుర వసతి





గృహ ఆవరణలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, గ్రామపంచాయతీ వద్ద గ్రామపంచాయతీ కార్యానిర్వాహణాధికారి మహేష్ గౌడ్, రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినోద్ గౌడ్, పెద్ద మల్లారెడ్డి సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, గ్రామపంచాయతీ వద్ద కార్యదర్శి లక్ష్మి, మండలంలోని అంతంపల్లి సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, జంగంపల్లి సొసైటీ వద్ద సొసైటీ చైర్మన్ గాండ్ల సిద్ధిరాములు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గుడిసె బాబు, బస్వాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి దయాకర్ రెడ్డి, లక్ష్మీ దేవునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి సుమలత, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ర్యాగట్లపల్లిలో పథకాలను ప్రారంభించిన గిరిజన అభివృద్ధి సంస్థ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన నాలుగు కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ర్యాగట్లపల్లిలో రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిజమైన అర్హులకు పథకాలను అందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు మేలు చేకూరుతుందని ఆయన చెప్పారు. అనంతరం గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారిని రజిత, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ దేవేందర్ అన్ని శాఖల అధికారులు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రెంజల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ బాబురావు, ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రత్యేకధికారులు సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు మువ్వెన్నెల జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేటు కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారికి ఉత్తమ సేవ పథకం

**సూర్య- బిక్కనూర్**



మండల పశు వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దేవేందర్‌కు ఉత్తమ సేవ పథకాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదివారం అందజేశారు. టీజీవో జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న డాక్టర్ దేవేందర్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, జిల్లా ఎస్పీ సింధు శర్మ అధికారులు ఉన్నారు.

## ఉపాధ్యాయుని సన్మానించిన ప్రధానోపాధ్యాయులు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు గౌరినాథ్ శర్మను ప్రధానోపాధ్యాయులు సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా గౌరీనాథ్ శర్మ మాట్లాడుతూ తాను ఎప్పటికీ విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏవైనా తెలుసుకోవాలనుకుంటే అందుబాటులో ఉంటానని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

## ముప్కాల్ ఏఎస్సై గంగారాంకు ఉత్తమ సేవ పురస్కారం

**ముప్కాల్**



గత 25 సంవత్సరాలుగా నిర్దిష్ట స్థాయిలో వృత్తి రీత్యా నైపుణ్యంలో విధులు నిర్వర్తిస్తున్న ముప్కాల్ ఏఎస్సై గంగారాం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ చేతుల మీదుగా ఆదివారం రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'అతి ఉత్కృష్ట సేవ పదక్' సేవ పథకంను అందుకున్నారు. ఈ సందర్భంగా ముప్కాల్ పోలీసు శాఖ సిబ్బంది ఏఎస్సై గంగారాంను అభినందించారు.

## లింగంపేట్ మండల ఆర్యవైశ్య అధ్యక్షుడిగా చింతల రాజు ఏకగ్రీవం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చింతల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం లింగంపేట్ మండల కేంద్రం లోని ఆర్యవైశ్య సంఘ భవనంలో మండల ఆర్యవైశ్యుల సమావేశం నిర్వహి ంచారు. ఇట్టి సమావేశంలో ఆర్యవైశ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య మండల ఉపాధ్యక్షుడు కౌడ కృష్ణ,కార్యదర్శి,కొత్త సంతోష్ కుమార్, క్యాషియర్ జక్సాని పవన్,గౌరవ అధ్యక్షులు చింతల వేణులను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎన్నికైన చింతల రాజు మాట్లాడుతూ నా 30 ఏళ్ల కలను నెరవేర్చి ఆర్య వైశ్య మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్న సంఘ పెద్దలకు, సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘ కుటుంబాలకు అందుబాటు లో ఉంటూ తమ వంతుగా సంఘానికి సేవ చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌడ నారాయణ,కౌడ శ్రీనివాస్, జక్షాని రవికుమార్,కాటిపల్లి శ్రీధర్,కొత్త చిన్న లక్ష్మీనారాయణ,కొత్త సంతు,60 మంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## జలుబు చేసిందా -ఎన్నో ప్రయోజనాలు

**సూర్య - మోపాల్**



తుమ్మడం వలన బ్యాక్టీరియా చుట్టూ పక్కల ప్రాంతాలకు వ్యాపించి అందరు దూరం జరుగుతారు. అందరూ అనుకున్నట్లు జలుబు చేస్తే శరీరానికి ఏన్నో ప్రయోజ నాలు వున్నాయి. శరీరాన్ని ఆరోగ్యాంగా ఉంచడంతో పాటు టాక్సిన్లకు తొలగించి రోగ నిరోధక శక్తి బలోపేతం చేస్తుంది. జలుబు వలన వైరస్ తో పోరాడటానికి మన శరీరం యాంటీ బాడీ లను ఉత్పత్తి చేస్తుంది. ఇది మన రోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. శరీరాన్ని శుభ్ర పరచడం, ముక్కు కారడం దగ్గు వంటి లక్షణాలు శరీరం లోని అవసరమైన పదార్తనలను బయటకు పంపడంతో పాటు సహాయ పడుతాయి. జలుబు వచ్చినప్పుడు విశ్రాంతి ఎక్కువగా తీసుకుంటాం. ఇది మెదడుకు విశ్రాంతి కలిగిస్తుంది. జలుబు సమయంలో మనం ఎక్కువగా నీరు తాగుతాము. ఇది శరీరాన్ని హైడ్రెటుగా ఉంచుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు రక్త ప్రసారణ మెరుగు పడుతుంది. రోగ నిరోధక శక్తీ బలోపేతం అవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది.

## గద్దర్ విగ్రహావిష్కరణ

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల గ్రామంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో తొలి విగ్రహం గోన్ గోప్పులలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. అంబేద్కర్ భావజాలన్ని ఉనికిపుచ్చుకుని జీవిత కాలం హక్కుల కోసం పోరాడిన నాయకుడు గద్దర్ అని, తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషిం చాడని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధిరే స్వామి,ఎస్సి సెల్ అధ్యక్షుడు పర్స అనంత రావు,పట్టణ అధ్యక్షుడు జే.జె నర్సయ్య, సీనియర్ నాయకులు బోజ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ సికింద్రాపూర్ పెద్దమ్మకాడి తాండా గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహంనీ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనల మేరకు రాజ్యాంగం ప్రకారం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలొ ప్రజాపాలన నడుస్తుందని, పదేళ్ళ తర్వాత తెలంగాణ రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం లభించిందన్నారు సకలజనుల హితాన్ని కోరుతూ తెలంగాణలో ప్రగతి పథం వైపు ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నె సురేందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి, జేజే నర్సయ్య, పర్స అనంతరావు, జిల్లా యూత్ నాయకులు వాకా మహేష్, సాయి బాబా, సతీష్ ,నీలం రవి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ సిఐగా సంపత్ కుమార్‌కు ప్రశంసా పత్రం

**సూర్య- బిక్కనూర్**

బిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ ఉత్తమ సిఐగా ఎంపిక య్యాడు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ సింధు శర్మ చేతిల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది సీఐ సంపత్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

## - కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య, కామారెడ్డి క్రైం**

రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణలో భాగంగా కామారెడ్డి మున్సిపాలిటీలో జరిగిన రాజకీయ సమీకరణలో భాగంగా కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్పర్సన్గా కొనసాగిన గడ్డం ఇందుప్రియాచంద్రశేఖర్రెడ్డికి చైర్పర్సన్ పదవి దక్కడంతో ఆమె అనతీకాలంలో కామారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి పరుగులు తీయించి బ్రాండ్ అంబాసిదర్గా మారిపోయారు. టిఆర్ఎస్ లో కొనసాగిన ఆమె సార్వత్రిక ఎన్నికల సమయంలో కామారెడ్డి నుండి రేవంత్రెడ్డి పోటీ చేస్తున్న తరుణంలో ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతో పాటు మాజీ మంత్రి షబ్బీర్అలీకి ప్రభుత్వ సలహదారుగా బాధ్యతలు చేపట్టిన నుండి జిల్లా రాజకీయాల్లో బిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్పర్సన్ నిట్టూ జహ్నవిపై ఆవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి చైర్పర్సన్ పదవిని దక్కించు కున్నారు. తాను చైర్పర్సన్గా బాధ్యతలు చేపట్టిన నుండి ప్రతిరోజు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని అన్ని వార్డుల సమస్యలపై సమీక్షలు నిర్వహిస్తు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వ చ్చారు. కేవలం 9 నెలల్లోనే పలురకాల అభివృద్ధి పథకాలను చేపట్టి కా మారెడ్డి ప్రజల కుటుంబ సభ్యురాలుగా మారిపోయింది. వార్డులో పర్య టిస్తున్న సందర్భంలో ప్రజలతో అమ్మ, నాన్న, అన్నయ్య, అక్క అంటూ సంబోదిస్తూ ఈ సమస్యలను తీర్చడమే తన బాధ్యత అంటూ మీకు ఏ సమస్య ఉన్న మీ తోబుట్టువుగా నేను ఉన్నాను అంటూ వారికి భీమాను ఇస్తూ వారితోనే మమేకమయ్యారు. ప్రభుత్వ సలహదారు మహమ్మద్ ఆలీ షబ్బీర్ సహకారంతో మున్సిపాలిటికి ఆరు కొట్ల నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులను చేశారు. పట్టణంలో తాగునీటి పరిష్కారం కో సం వార్డుల్లో కోటి రూపాయల నిధులతో బోర్లు వేయించారు. అలాగే గణేష్ ఉత్సవాలు, బతుకమ్మ పండగ సంబరాలకు నిధులు కేటాయించి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అద్దం పట్టేలా వాడ వాడలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే మురికి కాల్వలు, డంపింగ్ యార్డుల కోసం సుమారు 16 లక్షలతో నిధులు కేటాయించి సమస్య లు లేకుండా తగు చర్యలు చేపట్టారు. బోర్ల మరమ్మత్తులకు 30 లక్షలు కేటాయించి తాగునీటి సమస్య తలెత్తకుండా చూశారు. పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చడంలో భాగంగా చెత్త సేకరణ కోసం ప్రధాన చౌరస్తాలలో,



కాలనీల్లో ఐదు లక్షలతో చెత్త బుట్టలను ఏర్పాటు చేసి పట్టణ అభివృద్ధికి అడుగులు వేశారు. సామాజిక కార్యక్రమాలలో తన భర్త చంద్రశేఖర్రెడ్డితో పాటు ఆమె పాల్గొని తమవంతు కృషి చేశారు. గత వర్షకాల సీజన్లో భారీ వర్షాలతో పట్టణంలోని లొతట్టు ప్రాంతాల్లో జలమయం కావడంతో వారికి అండగా ఉండేందుకు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కాలనీల్లో తిరుగుతూ వారికి ఇబ్బందులు తలెత్తకుండా అండగా నిలిచి ఆర్థిక సహయాన్ని అందజేశారు.

**- షబ్బీర్ అలీ సహకారంతో ఎంతో అభివృద్ధి**

2019లో మున్సిపల్ స్థానాలు పెరగడంతో కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులతో అతిపెద్ద మున్సిపాలిటీగా ఏర్పాటైంది. మున్సిపాలిటిలో అనేక రాజకీ య పరిణామాల నడుమ కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్గా గడ్డం ఇందుప్రియా బాధ్యతలు స్వీకరించారు. గడిచిన 9 నెలల్లోనే మాజీమంత్రి షబ్బీర్అలీ సహకారతో ఆరుకోట్ల రూపాయిలతో పాటు అదనంగా మరిన్ని నిధులు రాబట్టడానికి తీవ్ర కృషి చేశారు. పలు సమస్యలపై ప్రతిపాదనలు పంపక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఆమెకు కలిసి వచ్చింది, మున్సిపల్ నుండి పంపిన ప్రతిపాదనలపై స్పందించిన ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో 9 నెలల్లోనే కా మారెడ్డిని అభివృద్ధి పథంలోనికి నడిపించారు. ఆమె మున్సిపల్ కౌన్సిల ర్లతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ పార్టీలకు అతీతంగా వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న అక్కడ పక్షవాత వైఖరి అవలంభించకుండా నిధులను కేటాయించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కౌన్సిలర్లు పార్టీ లకు అతీతంగా ఆమెను అక్క గా పిలుస్తూ తమ సోదరబావాన్ని వెలిపి చ్చితో తమ వార్డుల అభివృద్ధికి సహయ సహకారాలు తీసుకుంటున్నా రు. చైర్పర్సన్కు తోడుగా తన భర్త చంద్రశేఖర్రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహాయ సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టానని ఆమె అంటున్నారు. కామారెడ్డి పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేప ట్టాడానికి రాష్ట్ర ప్రభుత్వానికి 25 వేల కొట్ల రూపాయలు కేటాయించా లని కొరుతూ ప్రతిపాదనలు పంపారు. జేసిబి కొనుగోలు కోసం తీర్మా నం చేయగా ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో ఉంది. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం అమృత్ పథకం కింద 93 కొట్ల నిధుల ప్రతి పాదనలు పంపారు. ఆదాయాన్ని పెంచే క్రమంలో 13 కొట్లు మున్సిపా లిటికి సమకూరింది. ప్రభుత్వ సలహదారు షబ్బీర్అలీ అందదండలు చైర్పర్సన్ దంపతులకు మెండుగా ఉండటంతో మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడమే తరువాయి రాష్ట్ర ప్రభు త్వంతో ఆమోదం చేయించి మున్సిపాలిటికి నిధుల వరుద రాబట్టినట్లు వారు తెలిపారు. తాము షబ్బీర్అలీ సహకారంతోనే గడిచిన 9 నెలల్లో అభివృద్ధి పనులు చేపట్టామని తమ పదవికాలం నేటితో యుగిసిన తా ము ఎప్పటికి ప్రజలతోనే ఉంటామని ప్రజా సమస్యల పరిష్కారానికి తా ము ఏ పదవిలో ఉన్న లేకున్నా చొరవ చూపుతామని చైర్పర్సన్ దంప తులు వెల్లడించారు. అలాగే మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరా లుగా బకాయిపడ్డ ఈపిఎఫ్, ఈఎస్లతో పాటు మూడు నెలల జీతాన్ని మున్సిపాలిటీ కార్మికులకు అందజేయడంతో పాటు కార్మికులకు సమాన వేతనాలు చెల్లించడంతో మున్సిపాలిటి ఆవరణలో మున్సిపల్ కార్మికులు ఇటీవల మున్సిపల్ చైర్పర్సన్ ఇందుప్రియా చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాస్టర్ ప్లాన్ భాగంగా ఇండస్ట్రీయల్ 'జోన్ ఎత్తివేత విషయమై బాధిత రైతులు ఆమెను కలవగా మాస్టర్ ప్లాన్ రద్దు విషయంలో తాను ఎప్పటికి రైతులు వెంట ఉంటానని, తాను కూడా రైతు బిడ్డేనని మాస్టర్ ప్లాన్ రద్దు అయ్యే అయ్యే వరకు మీతోనే ఉ ంటూ సీఎం దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుల షబ్బీర్లీ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, సహకారంతో తీసుకెళ్లడానికి తాను సిద్దంగా ఉన్నానని బాధిత రైతులకు భరోసా కల్పించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు మున్సిపల్ పట్టణ పరిధితో పాటు పరిసర గ్రామాల్లో స్వచ్ఛంద కార్యాక్రమాలు చేపడుతూ ప్రజలలో మమేకవతున్నారు.

# సిపిఎం రాష్ట్ర సభలకు తరలివెళ్ళిన నాయకులు

**సూర్య బోధన్**

సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యం లో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నుండి సంగారెడ్డిలోని సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలకు 25వ తేదీ శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మటపతి గంగాధరప్ప జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గంగాధరప్ప, బోధన్ ఏరియా కార్యదర్శులు జమ్మిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి జిల్లా పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు జరుగనున్నా



యని, దీనికి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందన్నారు. మహాసభలు జయప్రదం కావాలని రాబోయే మూడు సంవత్సరాలకు కొత్త కార్యదర్శులు, కొత్త రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ ప్రజలు, కార్మికులు, రైతులు, కూలీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పనిచేస్తుందని వారి సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రజలకు అందవలసిన రాజ్యాంగ హక్కులపైన రాజీలేని పోరాటం చేసి తమ హక్కుల్ని సాధించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కార్యదర్శి వర్గ సభ్యులు యేశాల గంగాధర్, జంగం గంగాధర్, ఏరియా కమిటీ సభ్యులు సాయిలు, మీనా, పార్టీ కార్యకర్తలు నాయకులు సుంకరి పోశెట్టి, తోకల దత్తు, సాయిలు, ఎస్ గంగాధర్, ప్రభాస్, అనిత, గిరిజ, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఫరీదా కు ప్రశంసా పత్రం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ప్రభుత్వాధికారులకు జిల్లా కలెక్టర్ఆశీష్ సఙ్వాన్ అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డులలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఫరీదా అవార్డు రాగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాం అందజేశారు. ప్రశంసా పత్రం ఇచ్చినందుకు కలెక్టర్ కు ఎస్పీ కీ స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# క్రీడాకారులకు నోటు పుస్తకాల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లంబాడి స్వామి యువసేన ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పదివేల విలువచేసే నోటు పుస్తకాలను అధ్యక్షుడు గ్రామ మాజీ సర్పంచ్ స్వామి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో చక్కగా రాణించాలని ఉద్దేశంతో వారిని ప్రోత్సహిం చేందుకు తనవంతుగా నోటు పుస్తకాలను అందించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు అందజేత

**సూర్య నాగిరెడ్డి పేట్**



76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని నాగిరెడ్డిపేట్ ప్రైమరి పాఠశాలలో ఆదివారం తండ్రి జ్ఞాపకార్థం గా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కీర్తిశేషులు బాయమ్మోల్లా లింగాగౌడ్, జ్ఞాపకా ర్థం వారి కుమారుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాయమ్మోల్లా సాయగౌడ్,50 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతులు సంపాదించే విధంగా విద్యా నభ్యసించుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ లత,ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### 4వ మహాసభలకు హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నసిపిఎం నాలుగో మహాసభలకు కామారెడ్డి జిల్లా నుండి ప్రతినిధులుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్ కొత్తనరసింహులు రాష్ట్ర నాలుగో మహాసభలకు మొదటి రోజు బహిరంగ సభకు బృందా కా రత్ 26 నాడు జరిగిన ప్రతినిధుల సభకు సిపిఎం జాతీయ కోఆర్డి నేటర్ కామ్రేడ్ ప్రకాష్ కా రత్ ముఖ్య అతిథులుగా హాజరై అంతర్జాతీయ రాజకీయాలు వివరించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం పెట్టిన రాజకీయ నివేదికపై చర్చిస్తున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రమ కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కామారెడ్డి జిల్లా ప్రతినిధుల బృందం తదితరులు హాజరయ్యారు.

### ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన పండుగ నాలుగు పథకాలు

**- ప్రారంభోత్సవ సభలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్యకామారెడ్డి**



ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాలుగు పథకాలను ప్రారంభించుకునే సందర్భంలో పండగ వాతావరణంలో ప్రారంభించుకుం టున్నామని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ప్రజా పాలన లో నాలుగు పథకాలు ప్రారంభత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ పాలనలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామన్నారు గ్రామంలో ఒక వంద 178 మందికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు 1,354 ఎకరాలకు రైతు భరోసా, 97 మందికి కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఒక్క ఇల్లు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. వేలకోట్ల అప్పుతో రాష్ట్రాన్ని మనకు అప్పగించారని అన్నారు గ్రామంలో భూములు లేని ఎనిమిది మందికి 12 వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ నిరుపేదల సంక్షేమం కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని షబ్బీర్ అలీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ ఏఎంసీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి నాయకులు గుడుగుల శ్రీనివాస్ తాసిల్దార్స్ జనార్ధన్ ఎంపీడీవో నాగవర్ధన్ నాయకులు గోని శ్రీనివాసరావు నిమ్మ మోహన్ రెడ్డి లెక్కపత్ని గంగాధర్ ఐరన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.